నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం 5 జనవరి 2024
FRIDAY, JANUARY 5, 2024

RANGAREDDY

పేజీలు : 8
PAGES


# కొలువుదీరిన కొత్త పాలనాధికారి



**రంగారెడ్డి కలెక్టర్‌గా శశాంక బాధ్యతల స్వీకరణ**

**ప్రగతి పనుల్లో తనదైన మార్క్**

**వివాదరహితుడిగా అందరి మన్నన**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా శశాంక గురువారం బాధ్యతలు స్వీకరించగా.. అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 2013వ బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన ఆయన మహబూబాబాద్ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. వివాదరహితుడు అని, ప్రభుత్వ సంబంధిత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో శశాంక తనదైన మార్క్‌ను ప్రదర్శిస్తారన్న మంచి పేరు ప్రజల్లో ఉన్నది. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో శశాంక పోడు పట్టాల భూముల పంపిణీలో తనదైన పాత్ర పోషించారు. 2022లో భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగిన సందర్భంలో గర్భిణులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందుగానే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలోనూ తనదైన శైలిలో చొరవ చూపారు. -రంగారెడ్డి, జనవరి 4 (నమస్తే తెలంగాణ)

7



# అవిశ్వాస ఘంటికలు!




- బడంగ్‌పేట కార్పొరేషన్‌లో వేడెక్కుతున్న రాజకీయం
- మేయర్‌పై బీఆర్‌ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్ల గుర్రు
- ఇబ్రహీంపట్నం, పెద్ద అంబర్‌పేట మున్సిపల్ చైర్మన్లపైనా అవిశ్వాసానికి రంగం సిద్ధం

సెంటర్ స్ప్రెడ్‌లో..

**నగర శివారులోని కీలకమైన** మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. మున్సిపల్ చట్టం ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే మేయర్‌పై అవిశ్వాసానికి అవకాశం ఉండటంతో పలు చోట్ల కౌన్సిలర్లు ప్రస్తుత మేయర్లపై తిరుగుబావుటా ఎగురవేసేందుకు సిద్ధమవుతున్నారు. దాదాపు అన్ని స్థానిక సంస్థల్లో ఈ నెలాఖరుకు నాలుగు సంవత్సరాలు పూర్తి కానుండటంతో అవిశ్వాసానికి పావులు కదులుతున్నాయి. ఇందులో భాగంగా శివారులోని కీలకమైన బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రస్తుత మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిపై సొంత పార్టీతో పాటు ఇతర పార్టీల కౌన్సిలర్లు కూడా గుర్రుగా ఉన్నారు. అంతర్గతంగా చోటుచేసుకుంటున్న పరిణామాల దరిమిలా త్వరలోనే అవిశ్వాస తీర్మానం తెరపైకి వచ్చే అవకాశముంది. దీంతో పాటు ఇబ్రహీంపట్నం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీల్లోనూ ప్రస్తుత చైర్‌పర్సన్లపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

– సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 4 (నమస్తే తెలంగాణ)




## రేపటి నుంచి ఇస్తేమా

సెంటర్ స్ప్రెడ్‌లో..

**పరిగిలోని 280 ఎకరాల్లో ఏర్పాట్లు**

**3లక్షల వరకు మంది హాజరయ్యే అవకాశం**

**రూ.2.45కోట్లతో వసతుల కల్పన**

**ఇస్తేమా ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ రంజిత్‌రెడ్డి**

- ఎనిమిదిన్నర అడుగులలోతుకి పడిపోయిన భూగర్భ జలాలు
- ఈ యాసంగిలో కేవలం 80వేల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం



సెంటర్ స్ప్రెడ్‌లో..

# యాసంగికి గడ్డుకాలం

**ఈసారి యాసంగికి** సాగునీటి తిప్పలు తప్పేటట్టులేవు. సరైన వర్షాలు కురువకపోవడంతో ఎన్నడూ లేనివిధంగా ఏడాది భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో రైతులెవరూ పంటలను సాగు చేసే సాహసం చేయడం లేదు. ఓ వైపు నీటి కొరత.. మరోవైపు చేతిలో పెట్టుబడులకు డబ్బులు లేకపోవడంతో రైతాంగం భూములను పడావుగా ఉంచుతున్నది. రంగారెడ్డి జిల్లాలో గత యాసంగితో పోలిస్తే 40వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గే పరిస్థితి కనిపిస్తున్నది. గతేడాది 1.20 లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగవ్వగా.. ఈసారి యాసంగిలో కేవలం 80వేల ఎకరాల్లోనే పంటలు సాగయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

-రంగారెడ్డి, జనవరి 4(నమస్తే తెలంగాణ)